# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

బుధవారం, తెలంగాణ
23 జులై 2025




## కోదాడలో నకిలీ మద్యం లభ్యం..
### పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు



**కోదాడ,జూలై 22(నినాదం):** కోదాడలో నకిలీ మద్యం కలకలం రేపింది. గత రెండు రోజుల క్రితం మేళ్లచెరువు మండలం రామాపురం గ్రామంలో కల్తీ మద్యం తయారు చేస్తూ ఏపీతోపాటు పరిసర ప్రాంతాలలో విక్రయిస్తున్న ముఠా ను ఎక్సైంజ్ పోలీసులు పట్టుకున్న సంగతి తెలిసిందే. దీంతో పోలీసులు జిల్లా వ్యాప్తంగా తనిఖీలు ముమ్మరం చేశారు. ఈ తనిఖీలలో భాగంగా కోదాడ పట్టణంలోని సూర్యాపేట రోడ్ లోని ఓ వైన్స్ లో అనుమానంగా మద్యం బాటిలను స్టేషన్కు తరలించారు. ఆ మద్యంలో కల్తీ జరిగిందా లేదా అని తెలుసుకునేందుకు వరంగల్ పంపిస్తున్నామని ఎక్సైంజ్ సిఐ శంకర్ తెలిపారు. రామాపురం గ్రామంలో పెద్ద ఎత్తున కల్తీ జరుగుతున్న ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు దారి తీస్తుంది. ఆ మధ్యం అమ్మకాలను కోదాడలో కూడా నిర్వహిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆమధ్యం సీసాలను నేరుగా అమ్మకుండా షాపుల్లో తాగే వారికి పెగ్గు లాగా విక్రయిస్తున్నారని తెలుస్తుంది. ఎక్సైంజ్ పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేస్తే మరింత కల్తీ మద్యం విక్రయాలు బయటపడే అవకాశం ఉందని మందుబాబులు అంటున్నారు.

## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ఇచ్చే ఇసుక కూపన్లను లబ్ధిదారులకే ఇవ్వాలి
### గుండాల మాజీ సర్పంచ్ కొమురం సీతారాములు డిమాండ్



**గుండాల జూలై 22 ( నినాదం ):** గుండాల మండలంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను నేరుగా లబ్ధిదారులు కట్టుకునేలా ప్రోత్సహించాలని, ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కుపనులను అధికారులు లబ్ధిదారులకే నేరుగా అందజేయాలని గుండాల మాజీ సర్పంచ్ కొమరం సీతారాములు అన్నారు. మంగళవారం గుండాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తను మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ళను కాంట్రాక్టర్ కి ఇస్తే నాసిరకంగా కడుతున్నారని, ప్రభుత్వం ముగ్గులు పోసిన ఇందిరమ్మ లబ్ధిదారులకు ముందుగానే లక్ష రూపాయలు బిల్లు చెల్లించాలని డిమాండ్ చేశారు. ధరవాజు లెవెల్ కట్టిన వారికి రెండు లక్షలు మంజూరు చేసి, స్లాపు అయిన తర్వాత మరో రెండు లక్షలు చెల్లించి మొత్తం ఐదు లక్షల రూపాయలు లబ్ధిదారులకు చెల్లించాలని కోరారు.

## మాజీ ఎమ్మెల్యే అసత్య ప్రచారాలు మానుకోవాలి
### కాంగ్రెస్ నాయకులు నిమ్మగడ్డ త్రినాథ్..




**దమ్మపేట, జూలై 22(నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి మాజీ ఎమ్మెల్యే ఓర్వలేక అసత్య ప్రచారాలు చేస్తున్నారని ముద్దులగూడెం గ్రామ కాంగ్రెస్ నాయకులు నిమ్మగడ్డ త్రినాథ్ తెలిపారు. ఎన్నికల ముందు హడావిడిగా శంకుస్థాపన చేసి కొబ్బరికాయలు కొట్టినంత మాత్రాన పని పూర్తి చేసినట్టు కాదని అన్నారు. తట్టెడు మట్టి పని కూడా చేయించడం చేతకాదు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని తమ అభివృద్ధిగా చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఐదు సంవత్సరాల పాలనలో కనీసం సొంత ఊరికి రోడ్డు పోయించలేక పోయినా మాజీ ఎమ్మెల్యే మా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. మాటలు చెప్పేవాడు నాయకుడు కాదని, చేతల్లో చేసి చూపే వాడే నిజమైన నాయకుడని నిత్యం ప్రజల్లో ఉండి వారి కష్టసుఖాలను తెలుసుకొని వారికి అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ నిజమైన నిస్వార్థపు నాయకుడని అలాంటి ఎమ్మెల్యే దొరకడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మరని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తారని అన్నారు.

## కుల సంఘాలతో ఆర్మూర్ ఎమ్మెల్యే ఇళ్లు ముట్టడిస్తాం
### పీఏసీఎస్ వైస్ చైర్మన్ నర్మే నవీన్



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 22 (నినాదం) :** బీసీల కుల సంఘాలు కూల్చాలనే కుట్ర ఆర్మూర్ శాసన సభ్యులు రాకేష్ రెడ్డి చేయడం ముమ్మాటికి బీసీ లను అవమాన పర్చడమేనని పీఏసీఎస్ వైస్ చైర్మన్ నర్మే నవీన్ అన్నారు. పెర్కిట్ లో ఒక కుల సంఘం,జర్నలిస్ట్ కాలనీ లో మహిళా సంఘం, యోగేశ్వర కాలనీ లో దళిత సంఘం కూల్చుమనడం చూస్తే బీసీలు అంటే ఎమ్మెల్యేకు ఎందుకు అంత ద్వేషమని ప్రశ్నించారు. ప్రతి ఊరికి ఇండ్లు స్వంత పైసలతో ఇండ్లు కట్టిస్తామని చెప్పి ఇప్పటి వరకు ఎన్ని ఇండ్లు కట్టించారో ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలకు ఎలక్షన్ లలో ఇండ్లు కట్టిస్తానని మాట ఇచ్చారని, ఎవరైనా ఇంటి కి వచ్చి అడుగుతారో అని భయం తో ఏ కులం వారు కూడా ఇండ్లు అడగకుండా వాళ్ళను ముందు గానే బెదిరించడం కోసమే కుల సంఘాల భవనాలు కూల్చాలని అధికారులను పంపించడం చూస్తే స్పష్టం గా అర్థం అవుతుందని ఆయన ఆరోపించారు. ఎమ్మెల్యే తన తీరు మార్చుకోవాలని, త్వరలో బీసీ లు కుల సంఘాలతో సమావేశం జరిపి మీ ఇళ్లు ముట్టడిస్తామని హెచ్చరించారు.

## నిజాం నిరంకుశత్వంపై గలమెత్తిన కవి దాశరథి



**మిర్యాలగూడ, జూలై 22(నినాదం):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జప్తి వీరప్ప గూడెం మిర్యాలగూడ మండలం నందు దాశరథి కృష్ణమాచార్య శత జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడిపాటి కోటయ్య మాట్లాడుతూఆంధ్ర మహాసభ కార్యకర్తగా తెలంగాణ ప్రాంత ప్రజల దోపిడీకి, అణిచివేతకు, పీడనకు వ్యతిరేకంగా నిజాం నిరంకుశత్వంపై కలమెత్తిన కవి దాశరథి కృష్ణమాచార్య 19 సంవత్సరాల వయసులోనే నిజాం ప్రభుత్వం ఇందూరు జైలులో వేస్తే పండ్లు తోముకునే బొగ్గుతో జైలు గోడలపై నిజాం ప్రభువును ధిక్కరిస్తూ ముసలి నక్కకు రాచరికం దక్కునే మా నిజాము రాజు తరతరాల బూజు అంటూ ధిక్కరించి తెలంగాణ ప్రాంత ప్రజలను చైతన్య పరిచిన కవి.నా గీతావళి ఎందాక ప్రయాణంబౌనో అందాక ఈ భూగోళంనకు అగ్గిపెట్టెదనుముసి ముసి నవ్వులు నవ్వుతూ చలాకి నవ్వులు రువ్వుతూ అఃటూ సినీ వినీల ఆకాశంలో వేగుచుక్కగా అద్భుత పాటలను రాసిన కవిగా కీర్తి పొందాడు. ఆంధ్రప్రదేశ్ చివరి ఆస్థాన కవిగా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీతగా ఉన్న కృష్ణమాచార్యులను నేటి యువత ఆదర్శంగా తీసుకొని సమాజంలో జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామోదర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, మాధవి, శ్రీనివాసరెడ్డి, జలరాం, చంద్రకళ, రవికుమార్, రేణుక పాల్గొన్నారు.

# కోటి రతనాల సాహిత్య వీణ దాశరథి కృష్ణమాచార్యులు..

### నేడు దాశరథి జయంతి సందర్భంగా..




**జవహర్‌నగర్, జులై 22 (నినాదం):** ప్రజాస్వామ్య దేశంలో గొంతు ఎత్తి ప్రశ్నించాలంటేనే పాలకుల చేతులకు లాఠీలు మొలుస్తాయి.. ప్రభుత్వాలు ఎంత పెద్ద ఉద్యమాన్నైనా అణచి వేస్తుంటాయి. బాధితులందరూ జైలు ఊచలు లెక్కపెడుతుంటారు. వృద్ధులు, ఆడ, మగ, చిన్న పెద్ద, పిల్లలు అనే తేడా లేకుండా జైల్లో మగ్గుతూ ఉంటారు.... అలాంటిది ఒక నిరంకుశ, నియంతృత్వంగా పరిపాలించే రాచరికంలో రాజుకు ఎదురు మాట్లాడ్డం అంటే ఒక రాజ్యాన్ని ఎదిరించడమే అని అర్థం. తన ఇమ్రోజ్ పత్రికలో నేటి భావాలు అనే శీర్షికన నిజాం అకృత్యాలను, రజాకార్ల దమనకాండను రాసి ప్రపంచానికి తెలియజేసినందుకు 1948 ఆగస్టులో పాశవికంగా రజాకార్ల చేతిలో, నిజాం రాజు ఆదేశాలతో హత్య కు గురయ్యాడు.. షోయబుల్లాఖాన్..... అలాంటి పరిస్థితులలో నిజాం రాజును తన పద్య కవిత్వాలతో చీల్చి చెండాడిన కలం యోధుడు దాశరథి కృష్ణమాచార్య....

*ఓ నిజాం పిశాచమా కాన రాదు*
*నిన్ను బోలిన రాజు మా కన్నదేని*
*తీగ లను తెంపి అగ్నిలో దింపినావు*
*నా తెలంగాణ కోటి రతనాల వీణ*

అని వినగానే గుర్తుకు వచ్చేది. దాశరథి అనే నాలుగు అక్షరాల పేరు. ఆ పేరే నిజాం గుండెల్లో అక్షర గుణపాలను దింపింది. ఆ పేరే తెలంగాణ ప్రజల తరఫున నిప్పు రవ్వ లాంటి అక్షరాయుధాలను అందించి రాజరిక అంతానికి నగారా మోగించింది......... ఆ చల్లని సముద్ర గర్భంలో బడబాగ్ని చూపించి, నల్లని ఆకాశంలో కానరాని సూర్యులను గుర్తు చేసి రాజ్యం, సైనికులు, యుద్ధనీతిని ఒక్క మాటలో చెప్పిన దాశరథి కృష్ణమాచార్యులు 1925 జులై 22న మహబూబాబాద్ జిల్లాలోని గూడూరు గ్రామంలో జన్మించారు. భోపాల్లో ఇంటర్, ఖమ్మంలో మెట్రిక్యులేషన్ పూర్తి చేసి ఉన్నత చదువులకు హైదరాబాద్ వెళ్ళాడు.... ఆంధ్ర మహాసభ పరిచయంతో విప్లవ కవితలు రాసిన దాశరథి నూనూగు మీసాల యవ్వనంలోనే భగవద్గీత శ్లోకాలు కంఠతా పట్టి ఆశు పద్యాలను అలవోకగా చెప్పే వాడు... తండ్రి ప్రోత్సాహంతో సంస్కృతం, ఉర్దూ, పార్శి ఆంగ్ల భాషలలో పాండిత్యం సంపాదించాడు. ఉర్దూ గజల్ రుబాయిలు మొదలగు ప్రక్రియల్ని తెలుగులోనికి అనువదించాడు. హైదరాబాదులో చదువుకునే సమయంలోనే కమ్యూనిస్టు పార్టీలో చేరి తర్వాత సిద్ధాంత విభేదంతో, రామానంద తీర్థ నడుపుతున్న హైదరాబాద్ విముక్తి పోరాటంలో పాల్గొని నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ ప్రజల గుండెచప్పుడును తన అక్షరాయుధాలతో వినిపించి మరో ప్రపంచ సాహిత్యానికి తెరతీశాడు. 1947లో హైదరాబాద్ విముక్తి పోరాటంలో పాల్గొన్న కారణంగా వరంగల్లులో దాశరథిని అరెస్టు చేసి నిజామాబాద్ (ఇందూరు) జైలుకు పంపించారు. అక్కడ విముక్తి ఉద్యమంలో జైలు జీవితం గడుపుతున్న కాళోజీ, వట్టికోట ఆళ్వారు స్వామి, మొదలగు 180 మంది విప్లవ వీరుల సాన్నిహిత్యం దొరికింది.. తన ఆవేశాన్ని ఆలోచనలను, పళ్ళు శుభ్రపరచుకోవడానికి ఇచ్చిన బొగ్గుతో జైలు గోడలకు కవిత్వాన్ని నేర్పిన అభ్యుదయకవి దాశరథి..... జైలు గోడలపై రాసిన చరిత్రను మలుపు తిప్పిన అక్షరాయుధాలు తన కవిత్వాలు... తెలంగాణ ప్రజలను ఉత్తేజితులను చేసి నిజాం వ్యతిరేక ఉద్యమంలో ఉప్పెనలాగా కదిలించినవి. నిజాన్ని మరిచి ఉక్కు పాదం మోపిన నిరంకుశ ప్రభుత్వాన్ని ఎదిరిస్తూ తెలంగాణ ప్రజలలో ఆత్మస్థైర్యం నింపుతూ దివ్యాస్త్రమైన కవితాపంక్తులను, పద్యాలను రచించారు.

దాశరథి..... ప్రాణములొడ్డి ఘోర కహనాటవులన్ బడగొట్టి మంచి మాగాణములన్ సృజించి ఎముకల్నుసిజేసి పొలాలు దున్ని భోషాణములన్ నవాబునకు స్వర్ణము నింపిన రైతుదే, తెలంగాణము రైతుదే, ముసలి నక్కకు రాచరికంబు దక్కునే?' అని రాజ్యాధినేతను తూలనాడిన బెదురు లేని కవి దాశరథి. ఆ రోజుల్లో నిజాం రాజును పిశాచమనడం, ముసలి నక్క, అనడం అంటే ఒక విప్లవం బద్దలై సింహాసనాన్ని ముసురు కున్న ఛాయలు కనిపించినట్లే.. ప్రజలు ఉద్రేకంతో తిరగబడ్డారు. మా నిజాం రాజు జన్మజన్మల బూజు అనడానికి ఎంతో ధైర్యం, సాహసం కావాలి. దానికి ఫలితంగా దాశరథి ఇనుప గొలుసులతో బంధించబడి, జైలు గోడల మధ్య జీవితాన్ని ఎల్లదీస్తూ లాఠీ దెబ్బలకు, చిత్రహింసలకు గురి అయ్యాడు. అయినా అదే జైలు గోడల మధ్య ధైర్యంతో రాచరిక పాలనను ఎదిరించిన ధీశాలి దాశరథి కృష్ణమాచార్య.... దగాకోరు బటాచోరు రజా కారు పోషకుడవు దిగిపొమ్మని జగతంత్త /నగారాలు కొడుతున్నది దిగిపోవోయ్.... అని నిజాం నిరంకుశత్వాన్ని ప్రశ్నిస్తూ దిగిపొమ్మన్న ధీరుడు... జైల్లో ఉన్నప్పుడు తను చెప్పే ప్రతి కవితను గోడలపై రాసి చివరకు గ్రంథస్థం చేసే వరకు తనకు వెన్నంటే ఉన్న వట్టికోట ఆళ్వారు స్వామికి ఆ కవితా సంకలనం అగ్నిధారను అంకితం చేశాడు. ఎన్నో కష్టనష్టాలను తెలంగాణ కోసమే ఎదుర్కొని రచనలు చేసి, ప్రజలను కార్యోన్ముఖుల్ని చేసి తెలంగాణ విముక్తి పోరాటంలో తనదైన ముద్ర వేశాడు దాశరథి. నిజాం దురాగతాన్ని చాటుతూ ఇలా ఎలుగెత్తాడు. .ఇచ్చట వసంతము లేదు/ ఇచ్చట ఉషస్సులు లేవు భరింపరాని/ అంబు వాహన సందోహ నివాళి గాని .... 'దాశరథి నిత్య చైతన్యశీలి, చిరాకు, కోపం, అసహనం అసంతృప్తి ఎప్పుడూ ప్రకటించే వాడు కాదు. ప్రతి ఒక్కరూ ఆయనను తనవాడిగా భావించేవారు' అని అక్కిరాజు రమాపతిరావు 'ప్రతిభామూర్తులు' అనే పుస్తకంలో పేర్కొన్నారు. ఎన్నో రకాల పోరాటాల అనంతరం వచ్చిన హైదరాబాద్ స్టేట్, ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ గురించి కలలు కని దాశరథి మహాంధ్రోదయం రాశారు. కానీ ఆశలు అడియాశలయ్యాయి. 1977 వరకు ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవిగా ఉన్నాడు దాశరథి. ఎన్టీ ఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తొలగించడం జరిగింది. అయినా గాయపడిన కవి గుండెలలో వ్రాయబడని కావ్యాలెన్నో....అని చెప్పుకున్నాడు... దాశరథిలో ఉన్న విప్లవ, అభ్యుదయ, ఉద్యమ సాహిత్యమే కాకుండా కథలు, నాటికలు, కవితలు సినిమా పాటలు సైతం ఎన్నో రాశారు... దాశరథిని ప్రజలే సభలు పెట్టి మహాకవిగా కీర్తించారు. ఎన్నో రకాల సన్మానాలు, బిరుదులు, డాక్టరేట్లు తన సాహిత్యానికి అలంకారప్రాయంగా చేరాయి.. ఆంధ్ర విశ్వవిద్యాలయం 1975లో కళా ప్రపూర్ణతో సత్కరించింది. 1976లో ఆగ్రా విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ మరియు 1981లో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ గౌరవ డాక్టరేట్లను దాశరథి పొందడం అంటే అది ఆయా యూనివర్సిటీలకు దక్కిన గౌరవంగా భావించాల్సిందే...... నా గీతావళి ఎంత దూరము ప్రయాణంబౌనో అందాక ఈ భూగోళంబున కగ్గి పెట్టెద' అన్నాడు.... అగ్నిధార, రుద్రవీణ, మహాంధ్రోదయం, పునర్ణవం, కవితా పుష్పకం, తిమిరంతో సమరం, అమృతాభిషేకం, ఆలోచనాలోచనలు మొదలైన కవితా సంపుటాలను నవమి (నాటికలు) యాత్ర స్మృతి (స్వీయ చరిత్ర) వంటి పలు గ్రంథాలను రచించి సినీ గేయకవిగా, అణిముత్యాల వంటి పాటలు రాసి సినిమా పాటకు సాహిత్య గౌరవాన్ని తీసుకువచ్చిన మహాకవి దాశరథి..... తను రాసిన ప్రతీ కావ్యం ఒక సాహిత్య జగత్తును కదిలించే సానబెట్టిన కత్తి, కదిలే జల ప్రవాహం, ఊవ్వెత్తున ఎగిసిపడే కెరటమే అయ్యింది. ఆ అక్షరాయుధాలకు దక్కిన పురస్కారాలే 'ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పురస్కారం (కవితా పుష్పకం) కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం (తిమిరంతో సమరం)లు తన సాహిత్య తోటలో విరబూసిన సుమగంధాలు మన రాష్ట్రంలో దాశరథి పేరిట పురస్కారం పెట్టి అధికారికంగా దాశరథి గొప్పతనాన్ని చాటడం అంటే తెలంగాణ గౌరవం పెంచుకోవడమే... దాశరథి కృష్ణమాచార్య శత జయంతి సందర్భంగా, ఆయన ఆశయాలను ఆలోచనలను సాహిత్యాన్ని తెలంగాణకు చాటి చెప్పడమే మన జవహర్ నగర్ ప్రజల తరఫున పాలకుల తరఫున కలం వీరుల తరఫున ఆయనకు మనం ఇచ్చే నిజమైన గౌరవం.

## వన్ టౌన్ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీచేసిన సీపీ




**కరీంనగర్, జులై 22(నినాదం):** కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ మంగళవారం కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా టౌన్ ఏసీపీ వెంకటస్వామి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ లు కమీషనర్‌కు పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. కమీషనర్ సాయుధ దళ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. కమీషనర్ గౌష్ ఆలం పోలీస్ స్టేషన్ సిబ్బంది పరేడ్‌ను, పరిసరాలను పరిశీలించారు. సిబ్బందికి అందించిన కిట్లను తనిఖీ చేసి, వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలోని స్వాధీనం చేసుకున్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి, వారికి కేటాయించిన విధులు, రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్ఎస్ లో నమోదైన కేసుల వివరాలను సక్రమంగా పొందుపరచాలని సూచించారు.తెలంగాణ పోలీసులు వినియోగించే సీసీటీఎన్ఎస్ 2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఈ-సమన్ల జారీ, టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్‌లో ఆర్థిక, ఆర్థికేతర నేరాలు, సీడీఆర్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ వార్న్ కెమెరాలు వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, వాటిని రోజువారీ విధుల్లో విరివిగా వినియోగించాలని ఆదేశించారు. ఎఫ్.ఐ.ఆర్ ఇండెక్స్‌ను పరిశీలించి, పెండింగ్ కేసులపై సమీక్ష జరిపి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకొని, విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. కరీంనగర్ వన్ టౌన్ స్టేషన్ పరిధిలోని అన్ని వార్డులను సెక్టార్లుగా, సబ్-సెక్టార్లుగా విభజించి, వాటికి వార్డుల వారీగా పోలీస్ అధికారులను కేటాయించాలని ఆదేశించారు.నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పోలీస్ స్టేషన్‌లో అన్ని రకాల విధులను నేర్చుకోవాలని, రికార్డు నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు వంటి విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలని సూచించారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయ పాలన తప్పనిసరని తెలిపారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, ప్రతి నెలా వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ టౌన్ ఏసీపీ వెంకటస్వామి, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్లోని ఎస్సైలు భాస్కర్ రెడ్డి, రాజన్న , సుమన్ , శేఖర్ లతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రేణుక చౌదరి ఆశీస్సులతో..
# మహిళలకు అరుదైన గౌరవం





**మణుగూరు జూలై 22 (నినాదం):** కేంద్ర మాజీ మంత్రివర్యులు ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు ఫైర్ బ్రాండ్ గారపాటి రేణుక చౌదరి ఆశీస్సులతో పినపాక నియోజకవర్గం మణుగూరు మండలంలో మహిళలకు మహిళకోటలో పదవులు లభించడం హర్షించ తగ్గ విషయం. మంగళవారం మణుగూరులో రేణుక చౌదరి అక్షర మహిళా మండలి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా మాజీ అధ్యక్షులు గురజాల గోపి విషయాన్నీ స్పష్టం చేశారు. మణుగూరు మండలంలో మహిళా టీం ఏర్పాటు చేసి మొట్టమొదటిసారిగా మహిళలకు అరుదైన గౌరవిస్తూ వారి సమస్యలు పరిష్కరించడంలో తమకు తామే సాటిగా మహిళ మణులు కదం తొక్కారు. మణుగూరు మండలంలో గురజాల గోపి ఆధ్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజాసేవ కార్యక్రమాలు లలో చురుకుగా పాల్గొన్న మహిళలను గురజాల గోపి సూచనల మేరకు పదవులు వరించినట్లు ఆయన పేర్కొన్నారు. ఆమె సూచనలు మేరకు పంచాయతీ పరిషత్ రాష్ట్ర చైర్మన్ ఎంఏ జలీల్ ఆదేశాలతో వీరికి పదవులు వరించినట్లు ఆయన పేర్కొన్నారు. పదవులు పొందిన వారిలో అత్తర్ హుస్సేన్య (షబానా), పినపాక నియోజకవర్గం మహిళా అధ్యక్షులుగా ఎంపిక కాగా, కే వసంత నియోజకవర్గ కో కన్వీనర్, పూనెం సరోజ నియోజకవర్గ కన్వీనర్ గా బొడ్డు సౌజన్య కోకన్వీనర్ మణుగూరు మండలం గా ఎంపిక చేయడం జరిగినట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆశీస్సులతో వీళ్ళకి పదవులు వరించినట్లు అని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడంలో మహిళలు అనేక విషయాల్లో శ్రద్ధ కనపరుచుతూ మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలను ఎక్కడికక్కడే నిలదీస్తూ చట్టప్రకారంగా పోరాటం చేస్తున్నట్లు అని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలు బాగుంటేనే ఈ సమాజం బాగుంటుంది సమాజం బాగుంటేనే ప్రజలు సుభిక్షంగా ఉంటారని నానుడి నినాదాన్ని అక్షరాల నిజం చేసిన ఘనత మహిళా మణులకు దక్కినట్టు ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా పేద నిరుపేదలు ఎక్కడ ఆపదలో ఉన్న నేనున్నానంటూ వాళ్ళ తల లో నేల కదామహిళా మణులు కృషి చేస్తున్నానట్లు గురిజాల గోపి పేర్కొన్నారు. కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి సౌజన్యంతో మణుగూరు మండలంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నే పనిచేస్తున్న మరో ముగ్గురు మహిళా మణులకు త్వరలో మరికొన్ని పదవులు దక్కే అవకాశం ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజాసేవలో అంకితమైన వారికే ఇటువంటి పదవులు దక్కుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాజకీయాలు వేరు వ్యాపారాలు వేరు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు వేరు అనే రీతిలో ఈ మహిళా మణులు పనిచేయడం మణుగూరు మండలంలోని గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. మణుగూరు మండలంలో చేపట్టే ప్రతి సంక్షేమ కార్యక్రమానికి మాజీ మంత్రి రేణుక చౌదరి ఆఫీసులతోనే చేపడుతున్నట్లు గురజాల గోపి పేర్కొన్నారు.


## 8 కోట్ల 42 లక్షలతో నిర్మించిన బీటీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే జారే





**దమ్మపేట, జూలై 22(నినాదం):** మండల పరిధిలోని పలు గ్రామాల్లో 8 కోట్ల 42 లక్షలతో నిర్మించిన బీటీ రోడ్లను స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన గ్రామాలలో రాకపోకల సౌకర్యార్థం అన్ని గ్రామాల్లో బీటీ రోడ్లు సీసీ రోడ్లు, నిర్మాణం ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. అందులో భాగంగానే 8 కోట్ల 42 లక్షల వ్యయంతో నిర్మించిన రోడ్లను ప్రారంభించడం జరిగిందన్నారు. అంతేకాకుండా వ్యవసాయ రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని రైతులకు ఉపయోగపడే విధంగా గ్రావెల్ రోడ్లును అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో భగవాన్ రెడ్డి, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎంపిఓ రామారావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కృష్ణసాగర్, మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి
### తహసీల్దార్ బండ కవిత



**హుజూర్‌నగర్, జూలై 22(నినాదం):** భారీ వర్షాలు,వరదలు,సీజనల్ వ్యాధుల పట్ల ఆరోగ్యశాఖ,రెవెన్యూ,పోలీస్,ఇరిగేషన్,వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ బండ కవిత కోరారు.జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మంగళవారం గరిడేపల్లి మండల రెవెన్యూ కార్యాలయంలో ప్రభుత్వ శాఖ అధికారుల సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎలాంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు పోలీసుశాఖ సన్నద్ధంగా ఉండాలన్నారు. ప్రమాదకర ప్రాంతాలకు ప్రజలను వెళ్లనీయకుండా పోలీస్,రెవెన్యూ యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎలాంటి నష్టం జరుగకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులు,కుంటలు,వాగుల వద్ద చేపలు పట్టడానికి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.వర్షాకాలం ప్రారంభం తో సీజనల్ వ్యాధుల పట్ల వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతోపాటు గ్రామపంచాయతీ కార్యదర్శులు సిబ్బందితో గ్రామాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.గ్రామాల్లో ఎక్కడ కూడా మురుగు నీరు నిల్వ లేకుండా చూడాలని,దోమల వ్యాప్తి జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో సాగర్ ఎడమ ప్రధాన కాలువకు నీటిని విడుదల చేస్తారని,దీంతోపాటు కురుస్తున్న వర్షాలతో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు సంబంధిత అధికారులు తీసుకోవాలని కోరారు.కాలువలకు సాగునీరు వదిలిన సమయంలో సమీప గ్రామాల ప్రజలకు సమాచారాన్ని అందించాలని సూచించారు.అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆమె కోరారు.విధుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆమె కోరారు.ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్,ఎంపీడీవో సరోజ,వ్యవసాయ అధికారి ప్రియతమ కుమార్,పిఆర్ఏ ఈ కళ్యాణ్,ఏఎస్ఐ గౌరీ శంకర్ గౌడ్,మండల వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఇరిగేషన్,ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్ శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం 23
జులై 2025



## పొన్నం ఆశీస్సులతో ఎంపిటిసిగా పోటీ చేస్తా

### -యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మర్రి దేవరాజ్



**భీమదేవరపల్లి జూలై 22 (నినాదం న్యూస్):** గత 13 సంవత్సరాలుగా యూ త్ కాంగ్రెస్‌లో గ్రామ అధ్యక్షు నిగా సేవలు అందిస్తున్న మర్రి దేవరాజ్ స్థానిక ఎన్నికల్లో పార్టీ ఆదేశిస్తే మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులతో వంగర ఎంపిటి సిగా పోటీ చేస్తారని అన్నారు. భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో యువజన కాంగ్రెస్ విభాగంలో పనిచేస్తూ ప్రజలలో మార్పు తీసుకువచ్చి పార్టీ బలోపేతానికి కృషి చేసిన తనకి పార్టీ ఏ అవకాశం ఇచ్చిన సిద్ధంగా ఉన్నానని ఈ సందర్భంగా అన్నారు.

## ఎంఎఫ్‌సి. చైర్మన్ ఒబెదుల్లాను కలిసిన రియాజ్ పాషా



**చింతపల్లి, జూలై 22(నినాదం) :** మండల కేంద్రానికి చెందిన మాజీ కోఆప్షన్ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎండి. రియాజ్ పాషా తెలంగాణ రాష్ట్ర మైనార్టీల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఎండి. ఒబేదుల్లా కోత్వాల్ ను మంగళవారం ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం మండలంలోని మైనార్టీల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించినట్లు రియాజ్ భాషా తెలిపారు. ఆయన వెంట ఎండి. ఖదీర్ పాషా తదితరులు ఉన్నారు.

## సిపెట్ చర్లపల్లి క్యాంపస్ హాస్టల్‌ను సందర్శించిన కార్పొరేటర్



**నాచారం, జూలై 22 ( నినాదం న్యూస్ ) :**
సిపెట్ హైదరాబాద్ చర్లపల్లి క్యాంపస్ మరియు హాస్టల్‌ను సందర్శించిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, సౌకర్యాలను పరిశీలించారు. శిక్షణార్థులతో సమావేశమై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. బిసి మరియు ఎస్సీ కార్పొరేషన్ల చే స్పాన్సర్ చేయబడిన నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమాన్ని అందిస్తున్న సిపెట్ యొక్క సేవలను కార్పొరేటర్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సిపెట్ ప్రిన్సిపల్ డైరెక్టర్ అండ్ హెడ్ బి. రవి, మేనేజర్ అండ్ స్కిల్ హెడ్ బి. శ్రీకర్, మేనేజర్ అండ్ ట్రైనింగ్ హెడ్ డి. ఆంజనేయ శర్మ మరియు డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కల్వర్టును ఢీకొట్టిన కారు

### -దగ్ధమైన కారు... తప్పిన ప్రాణాపాయం

### -అతివేగమే ప్రమాదానికి కారణం



**కోదాడ, జూలై 22(నినాదం):**
అతి వేగంగా వెళ్తున్న కారు కల్వర్టును ఢీకొట్టింది. కోదాడ పట్టణ పరిధిలోని కొమరబండ గ్రామ శివారులో గల జాతీయ రహదారి 365పై ఈ సంఘటన చోటుచేసుకుంది. .స్థానికలు తెలిపిన వివరాల ప్రకా రం.. హైదరాబాదు నుంచి విజయవాడ వైపు కల్వర్టును బలంగా ఢీకొట్టడంతో... ఒక్కసారిగా కారులో మంటలు చెలరేగి కారు దగ్ధమైంది. ప్రమాద సమయంలో కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులు అప్రమత్తంగా బయటపడటంతో ప్రాణాపాయం తప్పింది. విషయం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరు కొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.

## సూర్యాపేటలో వ్యక్తి దారుణ హత్య



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై 22 (నినాదం న్యూస్):** సూర్యాపేట జిల్లా కేంద్రంలో వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. పట్టణానికి చెందిన మాను పూరి కృపాకర్ (50) అనే వ్యక్తి ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో మృతి చెందాడు. వివరాలలోకి వెళితే సూర్యాపేట పద్మశాలి సంఘం అధ్యక్ష పదవికి ఆగస్టు 3న ఎన్నిక జరగనున్న నేపథ్యంలో శ్రీరాముల రాములు అనే వ్యక్తి మాజీ అధ్యక్ష కార్యదర్శులు అయిన అప్పం శ్రీనివాస్ పై గత సంవత్సర కాలం నుండి వాట్సప్ కుల సంఘం గ్రూపులో మెసేజ్ లు పోస్ట్ చేస్తుండడంతో సోమవారం అప్పం శ్రీనివాస్ మెసేజ్ కు వివరణ ఇవ్వగా అట్టి మెసేజ్ కు మృతుడు కృపాకర్ ఏమోజి జిప్ ఫైల్ తో స్పందించగా శ్రీరాములు సోమవారం రాత్రి కృపాకర్ కు ఫోన్ చేసి దూషించాడు. మంగళవారం పద్మశాలి భవనానికి జరిగిన విషయం గురించి వివరించడానికి వెళ్లగా శ్రీరాముల అనుచరులు దాడి చేయడంతో తీవ్ర గాయాల పాలైన మృతుడిని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడని వైద్యులు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ వెంకటయ్య తెలిపారు.

# సంక్షేమ పథకాల అమలులో కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలి



**కరీంనగర్, జులై 22(నినాదం)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలని, ఆయా సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం ఉదయం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, విభాగాధిపతులతో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.కరీంనగర్ కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, వివిధ రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వనమహోత్సవంలో మొక్కలు నాటడడం,మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై సమీక్ష చేశారు. రాష్ట్ర మంత్రులు వివిధ అంశాల వారీగా జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు కలెక్టర్లు, అధికారులు నిర్విరామంగా కృషి చేయాలని తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఈ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని, క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్లు, అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఎన్నో పథకాల ఫలితాలను వారికి అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, దానికగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని మంత్రులు స్పష్టం చేశారు.సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన భోజనం సరఫరా. ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణం సాంఘిక, బిసి, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, హాస్టళ్లలో నిర్వాహణపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి వారంలో ఒక్కరోజు అధికారులందరూ ఆ హాస్టళ్లలో బస చేయాలని కలెక్టర్లను మంత్రులు ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లకు వీటి నిర్వాహణపై పలు సూచనలు చేశారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమారులు జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. హాస్టళ్ల ప్రాంగణాల్లో పచ్చదనం పరిశుభ్రతల్లో భాగంగా శానిటేషన్‌ను చేపట్టాలని, అన్ని జిల్లాల్లో ఎగ్ టెండర్స్ ప్రక్రియను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నెలకోసారి పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు.మహాలక్ష్మి పథకంలో భాగంగా రేపటికి 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఈ సందర్భంగా 97 బస్సు డిపోలు, 321 బస్‌స్టేషన్లలో వేడుకలను నిర్వహించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ప్రగతి సాధించాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమీక్ష సమావేశం నిర్వహించారు. భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. రెండు రోజులకు ఒకసారి మండలాల వారీగా ఈ అంశంపై సమీక్షిస్తానని తెలిపారు. ప్రభుత్వ వసతి గృహాల తనిఖీకి బృందాలను మండల పరిధిలో ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## చిరస్మరనీయుడు దాశరథి కృష్ణమాచార్యులు

### సీనియర్ న్యాయవాది జె .శశిధర్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 22 (నినాదం న్యూస్):** నా తెలంగాణ కోటి రతనాల వీణ నినాదంతో ప్రజలలో తెలంగాణ స్ఫూర్తిని జ్వలింపజేసిన మహనీయుడు డా. దాశరథి కృష్ణమాచార్యులు అని పూర్వ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్, సీనియర్ న్యాయవాది జె. శశిధర్ అన్నారు. మంగళ వారం దాశరథి కృష్ణమాచార్యుల జయంతి సందర్బంగా వివేక ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్పందన డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడారు. శ్రామికుల, అణగారిన వర్గాల కోసం నవ సమాజానికై పరితపించిన మహోన్నతమైన వ్యక్తి గా నేటి సమాజానికి ఆదర్శనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన వివేక ఫౌండేషన్ అధ్యక్షులు తీకుళ్ళ సాయిరెడ్డి మాట్లాడుతూ 1947 లో భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికి, తెలంగాణలో మాత్రం నిజాం నిరంకుశ పాలనలో, రజాకార్ల ఆరాచకాలతో ప్రజలను నానా ఇబ్బందులకు గురించేస్తున్న సమయంలో, రజాకార్లకు వ్యతిరేకంగా తన రచనల ద్వారా ప్రజా చైతన్యం కలిగించి, జైలుజీవితం గడిపిన మహనీయుడు దాశరథి అన్నారు. ఈ కార్యక్రమంలో స్పందన డిగ్రీ కళాశాల డైరెక్టర్స్ అచ్యుతరామశర్మ, తీగల వేణు, వివేక ఫౌండేషన్ ఉపాధ్యక్షులు శేరి శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్డి, భాషపంగు సునీల్, ధనుంజయ చారి, అశోక్ తదితరులు పాల్గొని పుష్పాంజలి గడించారు..

### లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో

## యువ వికాస్ మోటివేషన్



**హుజూర్ నగర్,నేరేడుచర్ల జూలై 22 ( నినాదం ):**
లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో పాలకీడు మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాలకవీడు పాఠశాలలో యువ వికాస్ ప్రోగ్రాంలో భాగంగా మోటివేషన్ తరగతులు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డి అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య మాట్లాడుతూ యువత సరైన దిశలో ముందుకు సాగితే, తమ ప్రతిభతో దేశానికి ప్రపంచ స్థాయిలో గౌరవాన్ని తీసుకురాగలరు. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా గుర్తించి, కృషి ద్వారా గొప్ప స్థాయికి చేరుకోవాలి," అని ప్రేరణాత్మకంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోటివేషనల్ స్పీకర్లు వీరవల్లి శ్రీలత, సరికొప్పుల నాగేశ్వరరావు విద్యార్థులకు మార్గదర్శకంగా చక్కటి ప్రసంగాలు చేశారు. వారు విద్యార్థులకు లక్ష్యం, కృషి, నిబద్ధతపై ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపేందర్,స్వప్న, రహమతు నిస, నాగేశ్వరరావు, నరేష్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## బంగారం దుకాణదారులతో కుషాయిగూడ పోలీసుల సమావేశం

### భద్రత చర్యలు, దొంగతనాల నివారణ పై అవగాహన



**కాప్రా జూలై 22 (నినాదం న్యూస్):** బంగారం దుకాణాల యజమానులు, పాన్ బ్రోకర్స్ తో కుషాయిగూడ పోలీసులు సమావేశాన్ని నిర్వహించారు. మంగళవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో కుషాయిగూడ ఏసిపి వై వెంకట్ రెడ్డి బంగారు ఆభరణాల దుకాణాల్లో తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, దొంగతనాల నివారణ అంశాలపై అవగాహన కల్పించారు. ఇక బంగారు ఆభరణాల దుకాణాలు, పాన్ బ్రోకర్స్ దుకాణాల్లో కచ్చితంగా సీసీటీవీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆభరణాల భద్రతకు లాకింగ్ సిస్టంను పగడ్బందీగా ఉంచుకోవాలని సూచించారు. నిరంతరం సీసీటీవీ పర్యవేక్షణతో దుకాణాల యజమానులు, సిబ్బంది ఉండాలని, అనుమానిత వ్యక్తులను గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఇక దొంగ బంగారం క్రయవిక్రయాలు చేపడితే... కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి, ఎస్సైలు బి శ్రీనివాస్, సతీష్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ అధికారులకు షాకిచ్చిన పంచాయతీ నోటీసులు

### పెట్రోల్ బంకు నిర్మాణం వెంటనే ఆపాలి గ్రామస్తులు అభిప్రాయాన్ని ఏకీభవించిన పంచాయతీ కార్యదర్శి



**దమ్మపేట, జూలై 22(నినాదం):** ఆనాటి ఉమ్మడి రాష్ట్ర సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు జలగం ప్రసాద్, పంచాయతీ సర్పంచ్ కక్కిరాల ధర్మలింగం కలిసి కలిసి1994లో ప్రజల సౌకర్యార్థం మండల కేంద్రంలో బస్టాండ్ నిర్మించారు. అప్పట్లో బస్సులు రాకపోకలు బాగానే జరిగినప్పటికీ మందలపల్లి ప్రధాని రహదారి హైవే అవడంతో ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యంతో దమ్మపేట బస్టాండ్ కు బస్సులు రాకపోకలు రాను రాను తగ్గిపోయాయి. ప్రజా సౌకర్యార్థం ఏర్పాటు చేసిన బస్టాండ్ ను ఆర్టీసీ అధికారులు పట్టించుకుపోవడంతో శిథిలావస్థకు చేరుకుంది. దీని కారణంనే నేడు ప్రయాణికులు చిన్నపిల్లలతో రోడ్డుపై బస్సు కోసం వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. కేవలం ఆర్టీసీ అధికారులు పర్యవేక్షణ లోపం వల్లే బస్టాండ్ శిథిలావస్తుకు చేరుకుందని గ్రామస్తులు వాపుతున్నారు. బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న షాపులపైనే కాకుండా బస్టాండ్ పైన నిర్మించిన టవర్ పై వచ్చే ఆదాయం దాదాపు 70 నుంచి 80 వేల వరకు వచ్చినప్పటికీ నేడు బస్టాండ్ ప్రాంతంలో స్థానికుల షాపులను కూల్చివేసి వేరే మండలానికి చెందిన కాంట్రాక్టర్ కేవలం 35 వేలకే లీజుకి ఇవ్వడంపై గ్రామస్తులు మండిపడ్డారు. పెట్రోల్ బంక్ నిర్మాణంపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

స్థానిక పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం

బస్టాండ్ ఆవరణలో అక్రమంగా నిర్మిస్తున్న పెట్రోల్ బంకును నిలిపివేయాలని మంగళవారం గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి వినతి పత్రం అందజేశారు. అసలు గ్రామ సభ తీర్మానం లేకుండా ఎలా నిర్మాణం చేపట్టారని భవిష్యత్తు తరాలకు బస్టాండ్ లేకుండా చేస్తున్నారు అని దీనిపై వెంటనే స్పందించాలని కోరారు.

బంకు నిర్మాణం ఆపాలని నోటీసులు ఇచ్చిన పంచాయతీ సెక్రెటరీ

బస్టాండ్ లో పెట్రోల్ బంకు నిర్మాణం ఆపాలని గ్రామస్తుల వినతి పత్రం మేరకు గ్రామసభ తీర్మానం లేకుండా నిర్మిస్తున్న పెట్రోల్ బంకు నిర్మాణం నిలిపివేయాలని పంచాయతీ కార్యదర్శి మంగళవారం ఆర్టీసీ అధికారులకు అందించారు. గ్రామ సభ తీర్మానం అనంతరం నిర్మాణ పనులు చేపట్టాలని తెలిపారు.

## 24న ప్రభంజన్‌కుమార్ యాదవ్ సంతాప సభ

### -యాదవులు అధిక సంఖ్యలో తరలి రావాలి

### -మన్నె బస్వరాజు యాదవ్ పిలుపు

**కొడంగల్, జులై 22 (నినాదం)**
ఇటీవల మరణించిన సామాజికవేత్త, తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన దివంగత ప్రొఫెసర్ ప్రభంజన్ కుమార్ యాదవ్ సంతాప సభను ఈనెల 24న హైదరాబాద్ నగరంలోనిసుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు కొడంగల్ తాలూకా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మన్నె బస్వరాజ యాదవ్, తెలంగాణ బీసీ సంఘం సీనియర్ నాయకుడు బనకారి కేశవులు మంగళవారం నాడు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమగు సభకు కొడంగల్ నియోజకవర్గం నుంచి పార్టీలకు అతీతంగా అన్ని కుల సంఘాల నాయకులు, మేధావులు కవులు కళాకారులు,ఉద్యమ కారులు హాజరుకావాలని కోరారు.

## జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు శ్రీ మందకృష్ణ మాదిగ రాక.



**మల్హర్ జూలై 22(నినాదం):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మలహార్ రావు మండలంలోని నాచారం గ్రామంలో వికలాంగులకు 4000 నుండి 6000 పెంచాలని వితంతువులకు 2000 నుండి 4000 పెంచాలని వృద్ధులకు 2000 నుండి 4000 పెన్షన్లు పెరగాలని గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ అన్న చేస్తున్న ఈ పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలని నాచారం గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కేసారపు నరేష్ మాదిగ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రుద్రారపు రామచంద్రం,మాదిగ దమ్ము చిన్న మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా కో ఇన్చార్జి అంబాల చంద్రమౌళి, మాదిగ పాల్గొన్నారు ఈనెల 25వ తారీఖున వికలాంగుల వృత్తుల వితంతువుల ప్రదాత గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ అన్న మినీ సింహ గర్జన మీటింగ్ ను విజయవంతం చేయాలని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో సామాజిక న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షులు యాషనబోయిన సాంబయ్య యాదవ్ వికలాంగుల జిల్లా ప్రధాన కార్యదర్శి పంచక కుమార్ యాదవ్, మాదిగ యువసేన మండల అధ్యక్షులు బండ రఘు, మాదిగ ఎమ్మార్పీఎస్ నాచారం కమిటీ అధ్యక్షులు ఇస్నపు అనిల్, మాదిగ పోసాని శ్రీనివాసరావు, తాటికొండ మొగిలి,, బేతు ఐలయ్య, రాపాల వర్షిత్, తదితరులు పాల్గొన్నారు.

## హరివిల్లు ఫౌండేషన్ సేవలు అభినందనీయం




**కొడంగల్, జులై 22 (నినాదం):**
హరివిల్లు ఫౌండేషన్ సేవలు అభినందనీయమని దుద్యాల మండల విద్యాధికారి విజయరామారావు అన్నారు. అల్లిఖాన్ పల్లిలో విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేసిన సందర్భంగా వారి సేవలను అభినందించారు.దుద్యాల మండల పరిధిలోని అల్లిఖాన్ పల్లి ప్రభుత్వ పాఠశాలలో హరివిల్లు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మురారి ఆధ్వర్యంలో తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి కే రవీందర్ గౌడ్ సమక్షంలో పాఠశాలలోని105 మంది విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తినడానికి కావలసిన ప్లేట్లను అందించారు. ఈసందర్భంగా విద్యార్థులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది రామకృష్ణ గౌడ్, ఆస్మా మేడం మరియు గౌతమి మేడం పాల్గొన్నారు.

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం
23 జులై
2025



# రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ పథకాలు

**అరుహులైన వారికి అందించేడంలో అధికారులు కృషి కీలకం పొంగులేటి, పొన్నం ప్రభాకర్**




**మేడ్చల్ మల్కాజిగిరి,జులై22,(నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలని, ఆయా సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం ఉదయం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, %=వ%వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, విభాగాధిపతులతో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, వివిధ రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వనమహోత్సవంలో మొక్కలు నాటడడం,మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై సమీక్ష చేశారు. రాష్ట్ర మంత్రులు వివిధ అంశాల వారీగా జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు కలెక్టర్లు, అధికారులు నిర్విరామంగా కృషి చేయాలని తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఈ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని, క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్లు, అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఎన్నో పథకాల ఫలితాలను వారికి అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, దానికగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని మంత్రులు స్పష్టం చేశారు. సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన భోజనం సరఫరా ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణంగా సాంఘిక, బిసి, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, హాస్టళ్లలో నిర్వాహణపై ఎప్పుటికప్పుడు తనిఖీలు నిర్వహించి వారంలో ఒక్కరోజు అధికారులందరూ ఆ హాస్టళ్లలో బస చేయాలని కలెక్టర్లను మంత్రులు ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లకు వీటి నిర్వాహణపై పలు సూచనలు చేశారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమారులు జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. హాస్టళ్ల ప్రాంగణాల్లో పచ్చదనం పరిశుభ్రతల్లో భాగంగా శానిటేషన్‌ను చేపట్టాలని, అన్ని జిల్లాల్లో ఎగ్ టెండర్స్ ప్రక్రియను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నెలకోసారి పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా రేపటికి 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఈ సందర్భంగా 97 బస్సు డిపోలు, 321 బస్‌స్టేషన్లలో వేడుకలను నిర్వహించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ లక్ష్యాల మేరకు అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణంలో ఇసుక కొరత లేకుండా కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాలని, ఇసుక రవాణాలో లబ్ధిదారుడినికి ఉచితంగా అందజేయాలని, ఇసుక రవాణా విషయంలో లబ్ధిదారునికి ఎలాంటి భారం కలుగకుండా చూడాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. ప్రతి వారం దీనిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రగతిని సమీక్షిస్తానని మంత్రి తెలిపారు. భూభారతిలో నమోద్కెన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టరు మను చౌదరి, అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కళాకారులకు సరైన గౌరవం దక్కడమే అతి పెద్ద సత్కారం

**మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడి**



**జవహర్ నగర్ జూలై 22 (నినాదం):** కళాకారులకు సరైన గుర్తింపు గౌరవం దక్కడమే వారికి మనమిచ్చే గొప్ప సత్కారమని మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పేర్కొన్నారు. దాశరథి శత జయంతి ఉత్సవాల సందర్భంగా మంగళవారం రవీంద్రభారతిలో తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలంగాణ అభ్యుదయ రచయితల సంఘం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి హాజరై మాట్లాడుతూ కళాకారులకు సరైన గౌరవం ఇస్తేనే మనం వారికి ఇచ్చే గొప్ప బహుమతి అని తెలిపారు. అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో దాశరథి శతజయంతి ఉత్సవాలు జరుపుకోవడం ఆనందంగా ఉందని దాశరథి కృష్ణమాచార్యులు గురించి మాట్లాడుకోవడం మన పూర్వజన్మ సుకృతం అని తెలిపారు. నిరంకుశమే అంకుశమై నిజాము పాలన సాగుతున్న వేళ గర్జించింది తెలంగాణ గళం ఆవేశమే వర్షించింది దాశరథి కలం! జనం హైలెస్సా నిజాముకు జైలుకు పంపితే ఊరురా ఉరూతలూగించిన మనిషి ఊరుకుంటాడా బొగ్గునే కలం చేసుకొని గోడలే ఫోటోలుగా కోటలు కూలీల పూతలు కపోతల్లో సైతం ఆవేశం అతని రాతల్లో ఉన్నాయని దాశరథి పద్యాన్ని గుర్తు చేస్తున్నానన్నారు. రాక్షసుడు అయిన నిజాము రక్తపాతం సృష్టిస్తుంటే నిస్సహాయంగా రోదిస్తున్న తెలంగాణ ప్రజల కంటినీరే శిరాగా అగ్ని ధార సృష్టించిన దాశరథి పెన్నే గన్నుగా యుద్ధాలు నడిపించిన మహారథి అని తెలంగాణ స్వేచ్ఛ వారధి అని కవిత జలది ఆంధ్ర కవిత సారధిని కొనియాడారు. నా తెలంగాణ కోటి రతనాల వీణ అప్పటికి ఇప్పటికీ ఎప్పటికీ అది ఏ ప్రేరణ తెలంగాణ సురన ఓ నిజాము పిచాచమా ఘనరాడు నిన్ను బోలిన రాజు మాకేం నడినని తీగలను దింపే అగ్నిలోన దింపానని దాశరథి పలికించిన రుద్రవీణ! నిప్పు కనకన డ్రాగన్ విడిచిపెట్టని కలం ఖబర్దార్ చైనా అంటూ చేసింది హైరానా! అలాంటి కవితలే తనకు ఉత్తేజ మని తెలిపారు. అలాంటి మహానుభావుని శత జయంతి ఉత్సవాల సందర్భంగా తెలంగాణ అభ్యుదయ రచయితల సంఘం తరపున గాయకులు వెంకటాచారికి చిన్న జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇప్ట జాతీయ కార్యదర్శి కందిమల్ల ప్రతాపరెడ్డి చేతుల మీదుగా చిన్న సత్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గాయకులు వెంకటాచారి మాట్లాడుతూ ఈ సత్కారాన్ని అందుకోవడం చాలా ఆనందంగా ఉందని పెద్దలందరికీ ధన్యవాదాలు తెలుపుతూ దాశరథి కృష్ణమాచార్యుల జయంతి సందర్భంగా వారి వేడుకల్లో పాల్గొనడం ముదాబావమన్నారు.

# పీడిత తాడిత ప్రజల ఆరాధ్య దైవం కామ్రేడ్ అచ్యుతానందన్

**భారత కమ్యూనిస్టు(ఎం) పార్టీ మేడ్చల్ జిల్లా కమిటీ**




**కాప్రా జూలై 22 (నినాదం):** తాడిత పీడిత ప్రజల ఆరాధ్య దైవం కామ్రేడ్ వి అచ్యుతానంద నేనని భారత కమ్యూనిస్టు పార్టీ(ఎం) మేడ్చల్ జిల్లా కమిటీ మంగళవారం జరిగిన ఒక సంతాప సందేశంలో పేర్కొన్నారు.పీడత తాడిత ప్రజల ఆశాజ్యోతి భారత కమ్యూనిస్టుపార్టీ మార్క్సిస్టు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు పార్టీ జిల్లా ఆఫీసు కమలానగర్లో కమ్యూనిస్టు దిగ్గజం కామ్రేడ్ వి ఎస్ అచ్యుతానందన్ మరణానికి నివాళులర్పిస్తూ సంతాప సభ నిర్వహించారు . ఈ సంతాప సభకు పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు కోమటి రవి అధ్యక్షత వహించారు. ముందుగా కామ్రేడ్ అచ్యుతానందన్ చిత్రపటానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ , మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి సత్యం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ కడు పేదరికంలో జన్మించిన అచ్యుతానందం చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి విద్యాభ్యాసం వదులుకోవాల్సి వచ్చింది. కుట్టు పనిలో సహాయకుడిగా కొంతకాలం పని చేశారు. తర్వాత రబ్బర్ పరిశ్రమలో పనిచేసే దశలోనే స్వాతంత్ర పోరాటానికి ఆకర్షితులయ్యాడు. గురువాయూర్ దేవాలయ పోరాటం, ఉన్నావ్ వాయిలార్ పోరాటంలో కూడా పాల్గొని కమ్యూనిస్టు పార్టీలో తన 17 ఏటనే పార్టీ సభ్యత్వాన్ని పొందారు. ట్రావెల్ కోర్ట్ సంస్థానం కి ఎదిరించి పోరాడుతున్న కాలంలో నిర్బంధాన్ని గురి చేశారు. తర్వాత కాలంలో ఆనాటి పోలీస్ యంత్రాంగం విపరీతంగా కొట్టి చనిపోయాడని నిర్ధారించుకుని తోసివేసి వెళ్ళిపోయారు. అయినప్పటికీ పోరాట ధీరుడు కొందరు సహాయ సహకారాలతో సజీవుడుగా నిలిచి గొప్ప గొప్ప పోరాటాలు చేశారని చెప్పారు. స్వాతంత్రానంతరం కేరళలో పార్టీని పటిష్ట పరచడంలోనూ కీలక భూమిక నిర్వహించారు. పార్టీ చీలినప్పుడు సిపిఐ ఎం పక్షాన బయటకు వచ్చిన 32 మందిలో అచ్యుతానందన్ కూడా ఉన్నారు. మొత్తం 82 సంవత్సరాలు ప్రజల్లో రాజకీయ జీవితాన్ని కొనసాగించి 102 వ ఏట మరణించడం మొత్తం కార్మిక వర్గానికి పేదప్రజలకు తీరని నష్టమని చెప్పారు. ఆయన మూడు పర్యాయాలు ప్రతిపక్ష నాయకుడు గాను, ఒక పర్యాయము రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండి ప్రజలకు సేవ చేశారని చెప్పారు. పార్టీ జిల్లా కార్యదర్శి సత్యం మాట్లాడుతూ కామ్రేడ్ అచ్యుతానందన్ నిరంతరం ప్రజల్లో ఉండేవారని తను ముఖ్యమంత్రిగా అనేక సంస్కరణలు తీసుకొచ్చారని చెప్పారు. కేరళలో పారిశ్రామికీకరణకు ఎంతో దోహదపడ్డారని చెప్పారు. ఆయన కమ్యూనిస్టు ఉద్యమానికి గొప్ప గొప్ప పాఠాలు నేర్పారని అన్నారు. పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు జె చంద్రశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు గొడుగు యాదగిరిరావు, శ్రీమన్నారాయణ , ఉన్నికిష్ణన్ తదితరులు మాట్లాడారు. అధ్యక్షులు కోమటి రవి మాట్లాడుతూ పార్టీ నిర్మాణం పట్ల ఎంతో నిబద్ధతతో పని చేశారని అన్నారు. పార్టీ క్రమశిక్షణకు లోబడి ప్రజల పక్షాన ఎంతో నిబద్ధతతో పని చేశారని చెప్పారు. అచ్యుతానందన్ మరణానికి సంతాపం సూచికగా రాష్ట్రపతి, ప్రధానమంత్రి, అనేకమంది ముఖ్యమంత్రులు, కమ్యూనిస్టు నాయకులు సంతాప ప్రకటన చేయటం అంతేకాకుండా ఆయన చనిపోయిన వెంటనే లక్షలాదిమంది ప్రజలు సందర్శించుకోవడానికి గంటల వ్యవధిలోని రావటం కమ్యూనిస్టు ఉద్యమ నేతకు వచ్చిన గొప్ప నివాళి అని అన్నారు. అంతిమంగా సభ్యులందరూ చిత్రపటానికి పూలను వేసి నివాళులర్పించారు. అచ్యుతానందన్ అమర్ రహే, వారి ఆశయాలను సాధిస్తామని నినాదాలు చేశారు. ఈ సమావేశంలోరాజశేఖర్, శారద, రుక్కయ్య, శోభ, గుమ్మడి హరిప్రసాద్, జి శ్రీనివాసులు, ఎన్ శ్రీనివాస్, అశోక్, వెంకటేశ్వరరావుఆర్ఎస్ఆర్ ర్ ప్రసాద్ ఎం శ్రీనివాసరావు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# భూపాలపల్లి మందకృష్ణ సభను విజయవంతం చేయండి

**ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ దమ్ము వెంకటేశ్వర్లు**



**మహదేవపూర్ జులై 22, (నినాదం ):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి ఈనెల 25న ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ వస్తున్న తరుణంలో మహాదేవపురం మండలంలోని వికలాంగులందరు అత్యధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ దమ్ము వెంకటేశ్వర్లుఅన్నారు. మంగళవారం మహాదేవపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ ఆధ్వర్యంలో వికలాంగుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు 6000, వృద్ధాప్య వితంతువులకు 4000 పెన్షన్ ఇవ్వాలని పోరాటం చేస్తున్నారని ఆగస్టు 13వ తేదీలోపు వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని లేకపోతే హైదరాబాద్ లో ఉద్యమం చేయడానికి మందకృష్ణ మాదిగ సిద్ధంగా ఉన్నారని ఆయన వివరించారు. మండలంలోని వికలాంగుల అందరూ వచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రామచంద్రం, అంబాల చంద్రమౌళి, వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు వీరగంటి సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి కన్నబోయిన కొమరమ్మ, టౌన్ అధ్యక్షుడు మీర్జా ముస్తాక్, కలికోట మహేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ మండల ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎంపిక

**నూతన అధ్యక్షుడిగా కామ్రేడ్ శివ, కార్యదర్శిగా భరత్ ఎన్నిక**




**కుత్బుల్లాపూర్, జూలై 22 (నినాదం న్యూస్) :** స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) కుత్బుల్లాపూర్ మండల కమిటీ సమావేశం మంగళవారం విజయవంతంగా నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ ఎఫ్ ఐ నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కామ్రేడ్ శివ, కార్యదర్శిగా కామ్రేడ్ భగత్ ఎన్నికయ్యారు. వీరితో పాటు 19 మంది సభ్యులతో కూడిన కొత్త మండల కమిటీ ఏర్పడింది. ఈ కమిటీ కీలకంగా విద్యా సమస్యలపై పోరాటం చేయాలని, మండలంలో ఉన్న ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తీర్మానం చేశారు. నాణ్యమైన విద్య అందరికీ అందించాలనే లక్ష్యంతో కమిటీ ముందుకు సాగుతుందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ మెడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కార్తిక్ ముఖ్య అతిథిగా హాజరై నూతనంగా ఎన్నికైన కమిటీకి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జూలై 23న బుధవారం వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరగబోయే బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, గురుకులాలు, కేజీబీవీలలో విద్యా సమస్యలు చాలా తీవ్రమైనవిగా ఉన్నాయని, వెంటనే స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని, విద్యార్థులకు ఉచిత బస్ పాస్ ఇవ్వాలని కోరారు. గురుకులాలకు సొంత అధునాతన సౌకర్యాలు కలిగిన భవనాలు నిర్మించాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే విద్యా మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు ఈ బంద్‌లో చురుకుగా పాల్గొని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేలా చేయాలని ఆయన కోరారు.కొత్తగా ఏర్పడిన మండల కమిటీ విద్యార్థి ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ, విద్యార్థుల హక్కుల కోసం నిబద్ధతతో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. నుతన మండల కమిటీ ఉపాధ్యక్షులు మల్లికార్జున్, రెహాన్, చరణ్ సంయుక్త కార్యదర్శి మణిదీప్,వాటిస్ట్,నందు కమిటీ సభ్యులు , రోజ్,రెహమత్, ఆత్రవ్, నాగ చైతన్య, సుధీష్, అర్షద్,ప్రభురాజ్ ఎన్నికైయ్యారు.

# కేరళ మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ విఎస్ అచ్యుతానందన్‌కు ఘనంగా నివాళులు



**కుత్బుల్లాపూర్, జులై 22 (నినాదం న్యూస్) :** సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం జాతీయ నాయకులు కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిం చారు. సూరారం డివిజన్ సిపిఎం పార్టీ షాపు నగర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సిపిఎం పార్టీ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్ పాల్గొని ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అచ్యుతానందన్ కేరళ ముఖ్యమంత్రిగా, సీపీఐ(ఎం) వ్యవస్థాపక సభ్యులుగా కేరళ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన కమ్యూనిస్టు యోధుడు వీఎస్ అచ్యుతానందన్ అని పేర్కొన్నారు. మహోన్నత ఉద్యమాల స్ఫూర్తి ప్రదాత, ప్రజాభిమాన నేత, కామ్రేడ్ వీఎస్ అచ్యుతానందన్ కేరళ రాష్ట్రాన్ని దేశంలోనే ఆధునిక రాష్ట్రంగా పేరు ప్రఖ్యాతులు సాధించే విధంగా అభివృద్ధిపరిచిన మహా ఉద్యమనేత అని కొనియాడారు. అనేక మహత్తర పోరాటాలకు మారుపేరుగా నిలిచిన కామ్రేడ్ వీఎస్ అచ్యుతానందన్ సోమవారం మధ్యాహ్నం 3.20గంటలకు తిరువనంతపురం హాస్పటల్లో తుది శ్వాస విడిచారు. వీఎస్‌గా అందరికీ సుపరిచితుడైన వెలిక్కకథ శంకరన్ అచ్యుతానందన్ కేరళ అసెంబ్లీకి ఏడు పర్యాయాలు ఎన్నికయ్యారు.ప్రస్తుతం సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీలో ప్రత్యేక ఆహ్వానితులుగా ఉన్న ఆయన ఒక పర్యాయం ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, 15 సంవత్సరాలు ప్రతిపక్ష నాయకునిగా వ్యవహరించారు. 1980–91 వరకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. అవినీతికి, ప్రభుత్వ అణచివేతకు వ్యతిరేకంగా రాజీపడని రీతిలో నిలిచారు.17 ఏండ్ల వయసులోనే కమ్యూనిస్టు పార్టీలో చేరీ భూస్వాముల చేతిలో భయంకర దోపిడికి గురవుతున్న వ్యవసాయ కార్మికుల మధ్య ఉంటూ వారిని సంఘటితం చేస్తూ, పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. అవినీతి, ఉగ్రవాదం మతోన్మాదానికి వ్యతిరేకంగా రాజీపడకుండా పోరాడారాని అతని పోరాట ప్రతిమను లక్ష్మణ్ వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు రావుల స్వాతి, పసుల అంజయ్య, ఇ దేవదానం, కరుణాకర్, పార్టీ నాయకులు మల్లారెడ్డి, నర్సింలు, కే శీను,భాష, తిమ్మప్ప ,యాదవ రెడ్డి, సాధులు, కనకయ్య, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల నిరంతర ప్రక్రియ

**ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి**



మిర్యాలగూడ జులై 22 ( నినాదం)రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని మిర్యాలగూడ శాసనసభ్యులుబత్తులలక్ష్మారెడ్డిఅన్నారు.మంగళవారం ఆయన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి మంగళవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో నూతన ఆహార భద్రత కార్డులు( రేషన్ కార్డులు) మంజూరైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి సన్నబియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి ఎన్నో ప్రతిష్టాత్మక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, వీటన్నిటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో కొత్తగా సుమారు 15 వేల రేషన్ కార్డులు వచ్చాయని తెలిపారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందజేస్తున్నదని, అంతేకాక సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నదని ,ఎక్కడైనా రేషన్ బియ్యం పక్కదారి పడితే సంబంధితులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్ల వంటివి ఆత్మగౌరవం పెంచే కార్యక్రమాలని అన్నారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ అప్ గ్రేడెడ్ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు భోజనం వడ్డించారు. వంటగదిని, విద్యార్థులకు వడ్డించేందుకు వండిన వంటలను పరిశీలించారు .సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్, పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, తహసిల్దార్ తదితరులు ఉన్నారు

# అవగాహన కల్పిస్తున్న ఆసక్తి చూపని రైతులు

**నెలలు గడుస్తున్నా 50 శాతం రిజిస్ట్రేషన్ దాటలే పట్టా పాస్ పుస్తకం ఉన్న ప్రతి రైతు నమోదు చేసుకోవాలి**



**కమలాపూర్ జూలై 22 (నినాదం న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ రైతులకు అవగాహన కల్పిస్తున్న మండలంలో ముందుకు సాగడం లేదు. ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ కోసం ఆయా క్లస్టర్ గ్రామాల్లో ప్రతి రోజు అవగాహన కల్పిస్తున్న వేగం పుంజుకోవడం లేదు. మండలంలో ఉన్న 24 గ్రామాలను ఐదు క్లస్టర్లుగా విభజించారు.మొత్తం మండలంలో పట్టాదారు పాస్ పుస్తకం ఉన్న 16వేల 8 వందల 32 మంది రైతులు ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే రైతు సంక్షేమ పథకాలు రైతులకు అందాలంటే ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని అంటున్నారు. అయినా రైతులు ఈ ప్రక్రియ పై ఆసక్తి చూపడం లేదు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజేషన్ చేయడంలో బాగంగా ఈ ప్రక్రియను ప్రారంభించారు. నమోదు చేసుకున్న రైతులకు 11 అంకెల నంబర్ గల ఒక విశిష్ట నంబర్ కేటాయిస్తారు. ఈ నంబర్ కలిగిన ఒక గుర్తింపు కార్డులను రైతులకు అందచేయ నున్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు పి ఎం కిసాన్ సమ్మాన్ డబ్బులు సైతం ఈ కార్డు కల్గిన రైతులకే వస్తాయనే ప్రచారం జరుగుతోంది.ఈ ప్రక్రియ ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా 50 శాతం మంది రైతులు కూడా రిజిస్ట్రేషన్ చేసుకోలేదు. మండల వ్యవసాయ అధికారుల లెక్కల ప్రకారం మండలం మొత్తంగా 5 క్లస్టర్ గ్రామాల్లో పట్టా పాసు పుస్తకాలు కల్గిన రైతులు 16,832 మంది రైతులు ఉన్నారు.నేటి వరకు అందులో కమలాపూర్ క్లస్టర్ పరిధిలో 3,252 మంది రైతులకు గాను1,472మంది రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. శనిగరం క్లస్టర్ పరిధిలో 2,561 మంది రైతులు కు 1,050 రైతులు, ఉప్పల్ క్లస్టర్ పరిధిలో 4,071 మంది రైతులకు గాను 1,714మంది, మర్రిపల్లి గూడెం క్లస్టర్ పరిధిలో 3,732 మంది రైతులకు గాను 1,606 మంది రైతులు, గూడూరు క్లస్టర్ పరిధిలో 3,221 మంది రైతులకు గాను1,632మంది రైతులు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు వ్యవసాయ శాఖ అధికారిక లెక్కలు చూపుతున్నాయి. ఈ లెక్కల ప్రకారం మొత్తం16,832 మంది రైతులకు గాను 7,474 మంది రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అంటే 40 శాతం మంది రైతులు మాత్రమే కాని ఇంకా 60 శాతం మంది రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవలసి ఉంది.పట్టాదారు పాస్ పుస్తకం కల్గిన ప్రతి రైతు తొందరగా ఆయా గ్రామాల మండల విస్తరణ అధికారుల వద్ద ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం తీసుకు వెళ్లి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ రైతులను కోరారు.